ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక


## పార్టీ మారుతున్న నేతలకు ఎంత ఆఫర్ చేశారు ?



### కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు కేటీఆర్ కౌంటర్
### రేవంత్ టాక్స్ కలెక్షన్స్ నడుస్తున్నాయని విమర్శ

హైదరాబాద్, జులై 13 (ప్రభాత ఉదయం): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి ఎంత మొత్తం ఆఫర్ చేస్తున్నారంటూ రాహుల్ గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బీజేపీ ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల చొప్పున ఆఫర్ చేస్తుందని ఆయన ఆరోపించారని కేటీఆర్ తెలిపారు. మరీ తెలంగాణలో కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి ఎంత ఆఫర్ చేస్తున్నారంటూ ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టాక్స్ కలెక్షన్స్ త్రిపుల్ ఆర్, కల్కి సినిమా కలెక్షన్స్‌ను మించిపోయాంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.


సంపుటి: 2 | సంచిక: 94 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 14 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# విద్యార్థులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్



## ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్‌పై కీలక ప్రకటన

హైదరాబాద్, జులై 13 (ప్రభాత ఉదయం): విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చూస్తామని చెప్పారు. జాబ్ క్యాలెండర్‌పైనా కీలక ప్రకటన చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన 'నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజినీరింగ్ కళాశాలలకు సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. దేశంలో తొలిసారిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని.. జేఎన్టీయూ పరిధిలో కళాశాలలు నిర్వహిస్తోన్న సిబ్బందికి ప్రభుత్వ విధానం తెలియాలని అన్నారు. సర్కారు విధానాలు అందరికీ తెలిసేలా ప్రస్తుత కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ గ్రూప్ – 1, పరీక్షల వాయిదాపై కీలక వ్యాఖ్యలు చేశారు. కళాశాలలు నిరుద్యోగులను తయారు చేసే పరిశ్రమలుగా ఉండకూడదని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. 'అభివృద్ధి చెందుతున్న దేశానికి సివిల్ ఇంజినీరింగ్ అత్యంత అవసరం. కొన్ని కళాశాలల్లో ఆ కోర్సు లేకుండా చేసేలా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకుంటే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. ఉపాధి, భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ కోర్సులు ఉండాలి.' అని సీఎం పేర్కొన్నారు.

### 'స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ ఏర్పాటు'

రాష్ట్రంలో త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సహా అటానమస్ హెూదా ఇస్తామని ..మిగతా 2లో



## ఉపఎన్నికల్లో ఎన్డీయేకు షాక్

### 10 చోట్ల ఇండియా కూటమి విజయం

న్యూఢిల్లీ, జులై 13 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికఫలితాల్లో ఎన్డీయే కూటమికి షాక్ తగిలింది. మొత్తం పది స్థానాల్లో ఇండియా కూటమి విజయం సాధించింది. బీజేపీ కేవలం రెండు స్థానాలతోనే సరిపెట్టుకోగా మరో స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచారు. ఉప ఎన్నికలు జరిగిన ఏడు రాష్ట్రాల్లో.. నాలుగు చోట్ల ఇండియా కూటమి అధికారంలో ఉండగా.. మరో మూడుచోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉంది . పశ్చిమ బెంగాల్‌లో 4, హిమాచల్‌ప్రదేశ్‌లో 3, ఉత్తరాఖండ్‌లో 2, పంజాబ్, తమిళనాడు, బిహార్, మధ్యప్రదేశ్‌లో ఒక్కో స్థానానికి జులై 10న ఉప ఎన్నికలు జరిగాయి. శనివారం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నాలుగు స్థానాల్లో గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. ఉత్తరా ఖండ్‌లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. తమిళనాడులో డీఎంకే, హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు కాంగ్రెస్, ఒకటి బీజేపీ, మధ్యప్రదేశ్‌లో బీజేపీ గెలిచాయి. బీహార్‌లోని రూపాలీలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచారు. హిమాచల్ ప్రదేశ్‌లోని దేహ్రాలో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి, కాంగ్రెస్ అభ్యర్థి కమలేశ్ ఠాకూర్ విజయం ..మిగతా 2లో

# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

### నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరా... శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

కూకట్‌పల్లి, జూలై 13 (ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ సలహాదారుడు వేమునరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గార్ల సమక్షంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొవ్వా సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ..మిగతా 2లో



సీఎం రేవంత్ రెడ్డి తో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

## 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం

### ఓ సామాన్య కార్యకర్తే సీఎం అవుతారు

సీఎం ఎవరనేది ముందే చెప్పిన కేంద్రమంత్రి
ఆయన వ్యాఖ్యలపై పార్టీలో అంతర్గతంగా చర్చ
కావాలనే సంకేతం, సందేశం
ఇచ్చారంటున్న కార్యకర్తలు



హైదరాబాద్, జులై 13 (ప్రభాత ఉదయం): శంషాబాద్ వేదికగా తెలంగాణ బీజేపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యారు.సమావేశంలో మొత్తం 15 తీర్మానాలను ప్రవేశ పెట్టగా.. ప్రతినిధులు ఒక్కొక్కరూ తమ అభిప్రాయాలు వెల్లడించారు. అనంతరం తీర్మానాలను ఆమోదించారు. . 8 సీట్లలో బీజేపీని గెలిపించిన ప్రజలకు అందరూ ఒకే మాటగా సెల్యూట్ చెప్పారు. అయితే రాష్ట్రంలో పార్టీ బలపడుతుండడం..మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత వెరసి.. 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం అని అంతా తేల్చేశారు.. ఆ ధీమాకు కొనసాగింపుగా ధర్మేంద్ర ప్రదాన్ చేసిన కామెంట్స్ కొత్త చర్చకు దారి తీశాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి ఓ సామాన్య కార్యకర్తే సీఎం అవుతారని ధర్మేంద్ర ప్రదాన్ క్లియర్ కట్‌గా చెప్పేశారు. పార్టీ కోసం పోస్టర్లు అంటించిన ఓ సామన్య కార్యకర్త సీఎం అవుతారన్నారు. ఇదేదో ఫ్లోలో వచ్చిన డైలాగ్ కాదు. సామాన్య కార్యకర్తలను ఉత్సాహపరచానికి ..మిగతా 2లో

## అవినీతి సంపాదనను కాపాడుకోవడానికి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాసరెడ్డి

### 385 ఎకరాల భూ కబ్జా ను కాపాడడం కోసం ప్రకాష్ గౌడ్ పార్టీ మారాడు
### సీఎం రేవంత్ రెడ్డి తో డీల్ ఒప్పందంతోనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరిక
### 8 ఏళ్లు అధికార పార్టీలో ఉండి అభివృద్ధి కనిపించలేదా...
### అప్పుడు టిడిపి నుంచి నేడు టిఆర్ఎస్ నుంచి అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడం రాజ్యాంగ విరుద్ధం
### రాజేంద్రనగర్ కంటెస్టెడ్ బిజెపి అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై13(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసుకోవటానికే కాంగ్రెస్ పార్టీలో చేరారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శనివారం కాటేదాన్లోని తన క్యాంపు కార్యాలయంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు జోగి రవి, మైలార్ దేవ్పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్, బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి, సి బుచ్చిరెడ్డి లతో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలు నమ్మి మూడుసార్లు ఎమ్మెల్యేలు చేస్తే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలను విస్మరిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ..మిగతా 2లో



## నైజీరియాలో కుప్పకూలిన పాఠశాల భవనం

### 22 మంది విద్యార్థుల మృతి

### 132 మందిని రక్షించిన సహాయబృందాలు

న్యూఢిల్లీ, జులై 13 (ప్రభాత ఉదయం): ఆఫ్రికాలో అత్యధిక జనాభా కలిగిన దేశమైన నైజీరియాలో ఉత్తర మధ్య ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాఠశాల నడుస్తున్న సమయంలో రెండంతస్తుల భవనం కూలిపోయింది. దాంతో 22 మంది విద్యార్థులు మరణించారు. మొత్తం 154 మంది విద్యార్థులు భవనంలో చిక్కుకుపోగా వారిలో 132 మందిని రక్షించారు. వీరిలో చాలా మంది 15 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయస్సు గలవారు ఎక్కువగా ఉన్నారు. గాయపడిని విద్యార్థులు, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని పఠారీ పోలీసు ప్రతినిధి ఆల్ఫ్రెడ్ అలబో తెలిపారు. ఉపాధ్యాయుల విషయం తెలియాల్సి ఉంది. పఠారీ రాష్ట్రంలోని బుసా బుజి కమ్యూనిటీలోని సెయింట్స్ అకాడమీ కళాశాల విద్యార్థులు తరగతులకు వచ్చిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ సమాచారం వెంటనే సహాయ బృందాలు, భద్ర తా బలగాలను రంగంలోకి దింపారు. . రాష్ట్ర సమాచార కమిషనర్ ..మిగతా 2లో



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

## విద్యార్థులను చక్కదిద్దడంలో ఉపాధ్యాయులకు కీలక పాత్ర

### మండల విశ్వకర్మ గౌరవ అధ్యక్షులు నర్సింహ్మాచారి. ఘనంగా బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

మొయినాబాద్ జూలై 13 (ప్రభాత ఉదయం) ఉపాధ్యాయులు విద్యార్థులను విద్యాబుద్ధులతో క్రమ శిక్షణతో అభివృద్ధి చేసినప్పుడే ఆ ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఎన్నటికీ మరచిపోలేరని మండల విశ్వకర్మ గౌరవ అధ్యక్షులు వడ్ల నర్సింహ్మాచారి, కాంగ్రెస్ మండల నాయకులు గోపికృష్ణారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని అమ్డాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ ఉపాధ్యాయులు అబ్దుల్ ఖాదర్ బదిలీపై వెళ్లడంతో ఆయనకు ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి నర్సింహ్మారెడ్డితో పాటు గోపికృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో పవిత్రమైనదని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఉన్నప్పుడే ఉపాధ్యాయులు ఆ పాఠశాలను మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు స్వరూపా, మంజూల, సంజీవన్, సంగీత, అరుణ, సత్యనారాయణ, అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన గిరిజ, మంజూలను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలివేలు, మహేశ్వరి, శంకర్, జ్యోతి, శోభా, లక్ష్మి, వినోద్, కైసర్ అహ్మద్, అశ్విని, రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపఎన్నికల్లో ఎన్డీయేకు షాక్

మొదటి పేజీ తరువాయి...

సాధించారు. తన సమీప బీజేపీ అభ్యర్థిపై 9వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నాలాగఢ్ స్థానంలో కాంగ్రెస్ నేత హర్‌దీప్ సింగ్ బవా 8వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించారు. ఇక హమీర్‌పుర్ అసెంబ్లీ స్థానంలో బీజేపీ నేత ఆశీష్ శర్మ, తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందారు. పంజాబ్‌లోని జలంధర్ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి మోహిందర్ భగత్ తన సమీప బీజేపీ అభ్యర్థి షీతల్‌పై 37వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మధ్యప్రదేశ్‌లోని అమర్‌వాడా స్థానంలో బీజేపీ అభ్యర్థి కమలేశ్ షా కాంగ్రెస్ అభ్యర్థి ధీరన్ షాపై 3వేల ఓట్లతో విజయం సాధించారు. ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగలౌర్ రెండు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. బిహార్‌లోని రూపౌలి స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శంక్ సింగ్ జయకేతనం ఎగురవేశారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావటం వల్ల ఈ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది.

## నైజీరియాలో కుప్పకూలిన పాఠశాల భవనం

మొదటి పేజీ తరువాయి...

మూసా అషోమ్స్ మాట్లాడుతూ ఎటువంటి చెల్లింపు లేకుండా చికిత్సకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆసుపత్రులను ఆదేశించిందని చెప్పారు. పాఠశాల భవన నిర్మాణం బాగా లేకపోవడం, నది ఒడ్డున ఉన్న ప్రదేశం ఉండడం ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న పాఠశాలలను మూసివేయాలని ప్రజలు కోరారు. సంఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. విద్యార్థులను రక్షించేందుకు సహాయం అందించారు. ఒక మహిళ ఏడుస్తూ శిథిలాల దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించగా, ఇతరులు ఆమెను అడ్డుకున్నారు.

## పార్టీ నాయకులు కార్యకర్తలకు అధిష్టాన వర్గం అండగా ఉంటుంది

### కలిసికట్టుగా ముందుకు సాగి టిఆర్ఎస్‌ను నిలబెట్టుకుందాం
### మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్



శంషాబాద్,జూలై 13( ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరిగిన రాజకీయ పరిణామాల దృష్ట్యా నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని అందరికీ పార్టీ అధిష్టాన వర్గం అండగా ఉంటుందని శంషాబాద్ తాజా, మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధైర్య పడకుండా గులాబీ జెండా పట్టుకొని ముందుకు సాగాలని శంషాబాద్ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న సందర్భంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై శనివారం ఆమె స్పందించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో జరుగుతున్న రాజకీయ సమీకరణల దృష్ట్యా పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని పార్టీ గత వైభవాన్ని కాపాడుకోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తల వెంబడి తను ఉంటానని పార్టీ అధిష్టానం కూడా మనకు అండగా ఉంటుందని జయమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. మనం నిరంతరం పోరాడుదాం కలిసికట్టుగా ఉందాం ప్రజలకు అండగా ఉందాం అధిష్టానం మనకు తోడుగా ఉంటుంది. ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం. ప్రజలతో మమేకమై పార్టీని ముందుకు తీసుకు పోదాం అంటూ ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని అన్ని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ఇందు కోసం ప్రభుత్వం కూడా ప్రోత్సాహం అందిస్తుంది. మనం పక్క రాష్ట్రాలతో కాదు ప్రపంచంతోనే పోటీ పడే విధంగా తయారుకావాలి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మా ప్రభుత్వ కృషి చేస్తోంది.' అని సీఎం తెలిపారు.




### గ్రూప్ - 1పై కీలక ప్రకటన

ఈ సందర్భంగా గ్రూప్ – 1పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. టీజీఎస్‌పీఎస్సీ పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతోందని.. ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాల భర్తీ ఉంటుందని స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే 1:50 రేషియోలో ఉద్యోగాల భర్తీ ఉంటుంది. ఇప్పుడు 1:100 పిలవాలని కొందరు కోరుతున్నారు. అయితే, ఇలా పిలవడానికి మాకు ఏ ఇబ్బందీ లేదు. కానీ కోర్టుల్లో ఇబ్బంది ఎదురవుతుంది. అందుకే నోటిఫికేషన్‌లో చెప్పిన విధంగానే ఉద్యోగాల భర్తీ ఉంటుంది.' అని స్పష్టం చేశారు.

### పరీక్షల వాయిదాపై..

డీఎస్సీ, గ్రూప్–2, 3 పరీక్షలు వాయిదా వేయాలన్న డిమాండ్లపై సీఎం రేవంత్ స్పందించారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీ సరిగ్గా జరగలేదని.. ఇప్పుడు పకడ్బందీగా నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తుంటే వాయిదా వేయాలని కొందరు నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కొన్ని రాజకీయ శక్తులు, కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు పోటీ పరీక్షలు వాయిదా కోసం పరితపిస్తున్నాయని ధ్వజమెత్తారు. 'ఏ పరీక్ష రాయలేనోడు పరీక్షలు వాయిదా వేయాలని దీక్ష చేస్తున్నారు. నిన్న మొన్న దీక్ష చేసిన ముగ్గురు.. ఏ ఒక్క పరీక్ష రాసినా దాఖలాలు లేవు. ఇదొక విచిత్ర పరిస్థితి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు పూర్తైతే ఉద్యోగం రాని వారు వేరే జాబ్ చూసుకుంటారని అన్నారు.

### జాబ్ క్యాలెండర్‌పై..

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. క్యాలెండర్ విడుదల తర్వాత ఉద్యోగాల భర్తీ ఎప్పుడు ఉంటుందో క్లారిటీ ఇస్తామని చెప్పారు. మార్చి నెలాఖరు వరకూ అన్ని శాఖల్లోల ఖాళీల వివరాలు తెప్పిస్తామని.. ప్రతీ ఏడాది ఇదే వ్యవహారం కొనసాగుతుందని అన్నారు. జాబ్ క్యాలెండర్‌కు చట్టబద్ధత ఉంటుందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు ఖాళీల ప్రకారం ఎలాగైతే నోటిఫికేషన్లు వస్తాయో.. తెలంగాణలోనూ అలాగే ఉద్యోగ ఖాళీల భర్తీ ఉంటుందని స్పష్టం చేశారు.



## రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జహంగీర్ ఖాన్

శంషాబాద్,జూలై 13( ప్రభాత ఉదయం) శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ జహంగీర్ ఖాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని జహంగీర్ ఖాన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా చొరవ తీసుకొని పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కార్యక్రమానికి గౌడ, గీతన్నలు అందరు పాల్గొనాలి

### జిల్లా గౌడ గీత కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీశైలంగౌడ్



మొయినాబాద్ జులై 13 (ప్రభాత ఉదయం ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అబ్దుల్లాపూర్మెట్ లష్కర్గూడలో జరిగే కార్యక్రమానికి జిల్లాలోని గీతన్నలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామని జిల్లా గౌడ గీత కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీశైలంగౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని హిమాయత్ సాగర్ లోఆయన మాట్లాడుతూ... 14వ తేదీ ఉదయం 11 గంటలకు అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మేకులు) ఉచితంగా అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గౌడ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి విచ్చేయడం జరుగుతుందని అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం

మొదటి పేజీ తరువాయి...

పేపర్‌పై రాసుకొచ్చి చెప్పిన మాటలా కూడా లేదు. కావాలంటే నా మాటగా రాసి పెట్టుకోండి అంటూ ఆగి ఆగి చెప్పారు కేంద్రమంత్రి ధర్మేంద్రప్రదాన్. పోస్టర్లు అంటించిన సామాన్య కార్యకర్తే సీఎం అవుతాడంటూ ధర్మేంద్ర ప్రదాన్ వ్యాఖ్యానించడం ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కొత్త చర్చకు దారి తీసింది. కావాలంటే రాసిపెట్టుకోండి అంటూ ధీమాగా చెప్పిన ప్రధాన్ వ్యాఖ్యలపై పార్టీలో సీరియస్‌గానే డిస్కషన్ జరుగుతుంది. సమావేశంలో కావాలనే ఓ సంకేతం, సందేశం ఇచ్చారని కొందరు కార్యకర్తలు అంటున్నారు. ధర్మేంద్ర సందేశం నిజమేనా?.. ఇంతకీ ఎవరా సామాన్య కార్యకర్త అంటూ తెలంగాణ బీజేపీలో ఆసక్తికర చర్చ జరుగుతుంది.



### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో

## గద్వాల జిల్లా నేతలు భేటీ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(ప్రభాత ఉదయం)దశాబ్దాలుగా దోపిడీకి గురైన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ చెప్పారు. శనివారం హైదరాబాద్ లో మాజీ మంత్రి కేటిఆర్ తో ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ (సాట్స్)మాజీ ఛైర్మన్ ఆంజనేయ గౌడ్, గద్వాల జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు, తదితరులు భేటీ అయ్యారు. ఈ సందర్బంగా ప్రస్తుత గద్వాల నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. అనంతరం కేటిఆర్ మాట్లాడుతూ కష్టకాలంల్లో పార్టీకి అండగా ఉన్నా వారిని ఎవరిని బీఅర్ఎస్ పార్టీ మరువబోదని రానున్న ఎన్నికల్లో బీసిలకి అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తు మనదేనని, నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలవాలని బాసు హనుమంతు నాయుడుకు కేటీఆర్ సూచించారు. త్వరలో గద్వాల్ నియోజకవర్గానికి వచ్చి,కార్యకర్తలు అందరిని కలుస్తానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు బాసు హనుమంతు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్వ విజయ్ కుమార్, మోనేష్ మారోజు, తిరుమల్, నూర్ ఫాష,బాసు గోపాల్, ఎల్లందొడ్డి రాజు నాయుడు, రాజగోపాల్, బి.నాయుడు, బాసు గోపాల్, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

మొదటి పేజీ తరువాయి...

నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషుల అభిష్టం మేరకు మరియు వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నానని అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడింది అని, కాంగ్రెస్ పార్టీ లో చేరితే అభివృద్ధి చెందుతుంది అని తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్ద పీట వేయాలని, సీసీ రోడ్లు, యూజీడీ నిర్మాణ పనులకు, చెరువుల సుందరికరణకు, పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తియ్యేలా చూడలని, పెండింగ్ ఫ్లై ఓవర్ ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని అదేవిధంగా మియాపూర్ నుండి బీహెచ్ఈఎల్ వరకు ట్రాఫిక్ నివారించడానికి గాను ఒకే పిల్లర్ మీద మెట్రో మరియు ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టేలా చూడలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అవినీతి సంపాదనను కాపాడుకోవడానికి

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మొదటి పేజీ తరువాయి...

నాడు టిడిపి, నేడు బి ఆర్ ఎస్ పార్టీల బీఫాన్తో గెలిచి ప్రజలకు సేవ చేయాల్సిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూ దందాలు కు పాటుపడుతూ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని ఆరోపించారు. నాడు టిడిపి నుంచి గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గం అభివృద్ధి, శంషాబాద్ గండిపేట్ మండలాల కు మంచినీటిని తీసుకురావడానికి టిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రగల్ బాలు కలిపి నేటి వరకు కూడా ఆ ప్రాంత ప్రజలకు నీటి సరఫరా అందించలేకపోవడంతో పాటు నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఫండ్ ను తీసుకు రాకపోవడం ఆయన చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేయాల్సిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో భూ కబ్జాలు చేసి ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కోట్ల రూపాయలను అర్జించటానికి శ్రీకారం చుట్టారని ఇది నియోజకవర్గ ప్రజలను మోసం చేయడమే అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన టిఆర్ఎస్ నాయకులను నాడు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, నేడు గత పదివేలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మూసి శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అన్యాయం చేయటానికే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూనుకున్నారని మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తానని కనీసం నిర్మించిన రాజీవ్ గృహకల్ప ఇళ్లను కూడా ఇప్పించలేకపోయారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజకీయ వ్యాపారం చేస్తున్నాడు తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. మీ సమావేశంలో బిజెపి నాయకులు శివ, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, వెంకటరెడ్డి, శివశంకర్, రాజ్ కుమార్, గోపాల్ నాయక్, శంకర్ రెడ్డి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒరిస్సాలో ఘోర రోడ్డు ప్రమాదం

రాజేంద్రనగర్, జూలై 13(ప్రభాత ఉదయం) ఒరిస్సాలో హైదరాబాద్ పాతబస్తీ కి చెందిన ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యింది. శనివారం తెల్లవారుజామున ట్రక్కు రాంగ్ రూట్ లో వచ్చి ఢీ కొనడంతో డ్రైవర్ ఉదయ్ సింగ్ తో పాటు మరో ఇద్దరు మృతి చెందిన సంఘటనఒరిస్సా లోని బెత్తో నటి పోలీస్ స్టేషన్ పరిధిలో బరి పాడ మయూర్ భంగ్ లో జరిగింది. తీవ్ర గాయాలకు గురయిన మరో 17 మంది పెద్దలు ఐదు గురు చిన్నారులు పండిత్ రఘునాథ్ మూర్ము మెడికల్ ఆసుపత్రికి తరలించారు. వివరాలలోకి వెళితే.... పాతబస్తీ ఉప్పుగూడ కు చెందిన ఉదయ్ సింగ్ ఠాకూర్ (53) వృత్తిరిత్యా డ్రైవర్, ఏజెంట్. ఉదయ్ సింగ్ తీర్థ యాత్ర ట్రిప్ లు తీస్తుంటాడు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ పాతబస్తీ ఉప్పుగూడతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన మరో 25 మంది తో కలిసి నార్త్ ఇండియా టూర్ కి ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగానే 12 రోజుల నుంచి 15 రోజుల పాటు జరిగే యాత్రలో ఉప్పుగూడ శివాజీ నగర్ కు చెందిన నిత్యశ్రీ ట్రావెల్స్ కు చెందిన 22 సీటర్ ఎస్ ఎం ఎల్ బస్సు డ్రైవర్ మల్లేష్ అనే వ్యక్తి తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ నెల 8 వ తేదీన పాతబస్తీ ఉప్పుగూడ నుంచి ఉదయ్ సింగ్ అతని భార్య విజయ, కూతురు శ్రవంతి, కుమారుడు వినీత్ లతో పాటు మరో 19 మంది తో కలిసి నార్త్ ట్రిప్ కు బయలు దేరారు. తెలంగాణ రాష్ట్రం మీదుగా ఆంధ్రప్రదేశ్ దిశగా మధ్యలో ఉన్న పుణ్య క్షేత్రాలను చూసుకుంటూ ఈ నెల 12 వ తేదీన పూరి జగన్నాథ్ దేవాలయంకు చేరుకున్నారు. ఒరిస్సా లోని బాలాపూర్ మీదుగా బీహార్ కు వెళ్తున్న క్రమంలో మయూరభంజ్ జిల్లా బెత్తో నటి పోలీస్ స్టేషన్ పరిధిలో బుడి కమర్ చక్ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్ లో వచ్చిన ట్రక్ ను బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో డ్రైవర్ ఉదయ్ సింగ్ తో పాటు ఒకే కుటుంబానికి చెందిన అన్న ఉప్పలయ్య (70), చెల్లెలు క్రాంతి భాయ్ (62) లు మృతి చెందినట్లు సమాచారం. డ్రైవర్ మల్లేష్ కు కూడా కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో 20 మందికి కూడా తీవ్రగాయలు అయినట్లు క్షతగాత్రుల బంధువులు తెలిపినట్లు సమాచారం. గాయపడిన వారిని బెత్తో నటి మెడికల్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. 20మంది వరకు ఈ ఆసుపత్రి లోనే చికిత్స పొందుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




ప్రమాదానికి గురైన బస్సు..







మృతులు ఉదయ్ సింగ్ ఠాకూర్, క్రాంతి భాయి, ఉప్పలయ్య లు

### ఒరిసా ప్రభుత్వం ఆదుకోవాలి ::

పాతబస్తీ వారు ఒరిసా లో జరిగిన రోడ్డు ప్రమాదం లో ముగ్గురు మృతి చెందగా మిగత వారు గాయలతో చికిత్స పొందుతున్నారనిఒరిసా ప్రభుత్వం మృతి చెందిన వారి మృతదేహాలను హైదరాబాద్ కు పంపాలని చికిత్స పొందుతున్న వారి ఖర్చులు భరించి కోలుకున్న తర్వాత వారికీ కూడా ప్రభుత్వ ఖర్చులతో పంపించాలని వారి కుటుంబ సభ్యులు ఒరిస్సా, తెలంగాణ, ప్రభుత్వం నూ కోరారు,



# కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నేత పాపిరెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

### కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 13 (ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి లక్ష్యంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు పడుతున్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లోని టిపీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నివాసంలో వారి చేతుల మీదుగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర స్థానిక పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి పరిలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడని ముఖ్య అంశంగా భావించి కాంగ్రెస్ లో చేరారని, అదేవిధంగా తాము కూడా పాపిరెడ్డి నగర్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ లో చేరామని తెలిపారు. పాపిరెడ్డి నగర్ లో ఎప్పుడు ఏలాంటి సమస్య వచ్చినా పార్టీల కతీతంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనరసయ్య, డాకూరి అక్కిరెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, శోభా కృష్ణారెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, కరుణ శ్రీ రెడ్డి, పద్మ,లక్ష్మమ్మ యాదవ్, భూలక్ష్మి మరియు ఇతర కాలనీ వాసులు సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో కాంగ్రెస్ లో చేరారు.




అత్తాపూర్‌లో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర

# జగన్నాథ రథ యాత్ర

రాజేంద్రనగర్, జూలై13(ప్రభాత ఉదయం): అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయం ఆధ్వర్యం లో శనివారం జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహించారు. ఇస్కాన్ దేవాలయ జనరల్ మేనేజర్ సచితానందన్ హరిదాస్, దేవాలయ ప్రతినిధి మధుర కన్నయ్య దాస్ ల నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగింది. మధ్యాహ్నం రెండు గంటలకు దేవాలయ ప్రాంగణం నుండి రథయాత్ర ప్రారంభమయి తేజస్వినీ నగర్ నుండి పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే 175 వద్ద గల ఎస్ బీ ఆర్ గార్డెన్ వరకు కొనసాగింది. ఈ రథయాత్రలో పదివేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఎస్ బి ఆర్ గార్డెన్ లో సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరయిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ రథయాత్రకు ఇస్కాన్ దేవాలయాల ముఖ్య స్వాములు సీతారామదాసు, వేదాంత, చైతన్యదాసు, ప్రదేశం దాస్, వరద కృష్ణ దాస్, చైతన్య అవతార్ దాస్ లు హాజరయ్యారు. రథాన్ని లాగడం ద్వారా మోక్షం లభిస్తుందని తెలిపారు. రథయాత్ర సందర్భంగా భారీ ఏర్పాట్లు చేపట్టారు.



బారా ఇమామ్ పహాడి వద్ద ఏర్పాట్లు పర్యవేశిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

# ఎం ఎం పహాడిలో డీసీపీ చింతమనేని పర్యటన

బుద్వేల్, జూలై 13 (ప్రభాత ఉదయం): మొహ ర్రం సంతాప దినాలను పుర స్కరించుకుని శనివారం రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది రాజేంద్రనగర్ సర్కిల్ సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలోని బారా ఇమామ్ పహాడి ని సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలు మొహర్రం సంతాప దినాలను కలిసి మెలిసి జరుపుకుంటారన్నారు. హాజరత్ ఇమమే హుస్సేన్ న్యాయం కోసం పోరడుతూ వీర మరణం పొందారని వారిని ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. అనంతరం మొహర్రం జరిగే ప్రాంతాలను పరిశీలించారు, ఈ నెల పదిహేడున జరిగే పదవ మొహరం రోజు ఏ ఏ కార్యక్రమాలు చేస్తారో నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వెంకన్న, సయ్యద్ రిజ్వాన్ హుస్సేన్ అబెది, సర్దార్ కర్రర్ అలీ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తుంది

# కొత్త పాత కలయికతో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలి

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 13 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారందరికీ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచనలతో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, దీని మూలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి ఇబ్బంది కలగదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి దశలవారీగా పదవులు వస్తాయని, ఇతర పార్టీ నేతలు చేరినంత మాత్రాన గత కొన్నేళ్ల నుండి ఉన్న కాంగ్రెస్ నేతలకు పదవులు రావని అపోహ ఉండకూడదని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల గురించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరినా కొత్త పాత కలయికతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, ఆ దిశలోనే క్రింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని మరోరకంగా అపోహతో పడకూడదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారధిగా ఉండి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను, శ్రేణులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, తూము వేణు, సంజీవరావు, మేకల మైకల్, లక్ష్మణ్ వైస్ చైర్మన్ మాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీల్ యాదవ్, రాఘవేంద్రరావు, పుష్పా రెడ్డి, విట్టల్ రెడ్డి, తూము సంతోష్ కుమార్, దిండి అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, ఫణీంద్ర కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, మొయినుద్దీన్, రమేష్ ముదిరాజ్, మధు గౌడ్, మేకల రమేష్ కుమార్, రాజేంద్ర కుమార్, చున్ను భాష , మస్తాన్ రెడ్డి, సోషల్ మీడియా శేఖర్, సచిన్ పటేల్, నాగమల్లేశ్వరరావు, శివ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలసి సన్మానిస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

బుద్వేల్, జూలై13(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను శనివారం మైలార్ దేవ్ పల్లి లోని ఆయన నివాసంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్ ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కలుపుకొని అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్ ఎన్నికలలో విజయం సాధించడానికీ కలిసి పనిచేయాలన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు . ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్, ఉప్పర్ పల్లి గ్రామ అధ్యక్షులు సాయి ముదిరాజ్, బుద్వేల్ గ్రామ అధ్యక్షులు కోరని శ్యామ్, శివరాంపల్లి అధ్యక్షులు పవన్ యాదవ్, ఎర్రబోడ అధ్యక్షులు భారత్ రెడ్డి , సిరాజ్, రెబల్ సాయి , మహేందర్ , విశాల్, సురేష్ , ప్రశాంత్, కిషోర్, సాయి, శ్రీకాంత్ రెడ్డి , కిట్టు, శ్రీనివాస్ రెడ్డి , ఇటికాల రాజు, శాంతి కుమార్, రమేష్, నరేందర్ , మహేందర్, యువనాయకులు పాల్గొన్నారు




ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసిన మాజీ కౌన్సిలర్ కె. ఎస్ దయానంద్, తదితరులు

# కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలసిన మాజీ కౌన్సిలర్ కె. ఎస్ దయానంద్

బుద్వేల్, జూలై13(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ లో చేరిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను శనివారం మాజీ కౌన్సిలర్ కె. ఎస్ దయానంద్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ సర్కిల్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పంబాల రాజు, రమేష్, ఉదయ్ కిరణ్, హరిచంద్ర ప్రసాద్, కెన్ని, తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకంతో రైతులకు దోహదం

### ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ నీరజా ప్రభాకర్ ముగిసిన జిల్లా స్థాయి శాస్త్రీయ తెనెటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం






రాజేంద్రనగర్, జూలై13(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ లోని ఉద్యాన పరిశోధన పరిశోధినా స్థానం ఆద్వర్యంలో ఆరు రోజుల జరిగిన జిల్లా స్థాయి ,శాస్త్రీయ తెనెటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది . ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 8వ తేది నుండి 13వ తేది వరకు కొనసాగింది. ఈ శిక్షణ లో అనుభవం గల పలు రంగాలకు చెందిన నిపుణులతో శిక్షణ ఇవ్వడం జరిగింది.శనివారం చివరి రోజు శ్రీ కొండా లక్ష్మణ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ నీరజా ప్రభాకర్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న. తెనెటీగల పెంపకం ఆవశ్యకత, శాస్త్రీయ పద్ధతులలో పెంపకం వల్ల జరిగే లాభల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి వచ్చిన వారికి సర్టిఫికెట్లు మంజూరు ప్రధానం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ అనిత కుమారి , భోదన్, బోధధితర సిబ్బందిని అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులు తీగల పెంపకం చేపట్టాలని, తేనెను, ఇతర ఉప ఉత్పత్తులు ఉత్పత్తి ఉత్పత్తి ప్రయోజనం పొందాలని ఆకాంక్షించారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్లు







## ఏజెన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యం అంగన్ వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు

గద్వాల,జూలై13(ప్రభాత ఉదయం) అంగన్‌వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లను సరఫరా చేస్తున్నారు. కాని కాంట్రాక్టర్ల కక్కుర్తి.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కుళ్లిన గుడ్లు, చిన్న సైజ్ లో ఉన్న గుడ్లను సరఫరా చేస్తున్నారు. నిబంధనల మేరకు గుడ్డు బరువు 44 గ్రాముల నుంచి 50 గ్రాముల బరువు ఉండాల్సి ఉంది. ఈ లెక్కన ఒక ట్రేలోని గుడ్ల బరువు దాదాపు కిలోన్నర ఉంటుంది. గుడ్డు ఆ సైజులో ఉంటేనే చిన్నారులకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయి.జిల్లా వ్యాప్తంగా 713 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో గద్వాల అర్బన్ పరిధిలో 262, గద్వాల రూరల్ పరిధిలో 213, మానవపాడు మండల పరిధిలో 238 ఉన్నాయి. జిల్లాలో ఓ ఏజెన్సీకి గుడ్లు సరఫరా బాధ్యతను అధికారులు అప్పగించారు. ఫౌల్ట్రీల నుంచి నాణ్యమైన గుడ్లును సేకరించి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయాలి. కానీ ఏజెన్సీ నిర్వాహకులు చిన్నపాటి, నాసిరకం గుడ్లను తక్కువ ధరకు కొనుగోలుచేసి అంగన్వాడీలకు సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్ల చిన్నారులు, గర్భిణులకు సరైన పోషకాలు అందవని వైద్యులు చెప్తున్నారు. అయితే గుడ్ల సరఫరాను దక్కించుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు పరిమాణం తక్కువగా ఉన్న గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ విషయంపై చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నించినా ఎవరూ స్పందించడం లేదు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. కుళ్లిన గుడ్లు ఎలా తినాలని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఐసీడీఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించకపోవడం విచారకరం.

**కుళ్లిన గుడ్లు సరఫరా చేయం: సుధారాణి జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారిణి**

గుడ్లు నేరుగా అంగన్వాడీ కేంద్రానికి సరఫరా చేయాలని చెప్పాం. అంగన్ వాడీ కేంద్రాలకు చిన్నపాటి, నాసిరకం గుడ్లను సరఫరా చేస్తే తిరిగి వెనక్కి పంపిస్తాం. నిబంధనల ప్రకారమే గుడ్లను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.



## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్...**

కూకట్‌పల్లి, జూలై 13 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా గచ్చిబౌలి స్టేడియంలో పదవి బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె శివ సేనా రెడ్డి ని తెలిపిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి రాహుల్ సింగ్ చౌహాన్, భాస్కర్, గిరి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



పాము కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి

## విద్యార్థులకు పాము కాటు

గద్వాల,జూలై13(ప్రభాత ఉదయం)బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జనకు వెళ్లిన నలుగురు విద్యార్థులు పాము కాటుకు గురైన సంఘటన గద్వాలలోని అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలలో శనివారం చోటు చేసుకుంది. వివరాలకు వెళ్లితే.... గద్వాలలో ఓ మెకానిక్ షాపులో పనిచేస్తున్న గోనుపాడు గ్రామానికి చెందిన అనిల్ కుమార్, కేటిదొడ్డి మండలం తూర్పు తాండాకు చెందిన సంతోష్ నాయక్, ఐజ మండలం తనగల గ్రామానికి చెందిన అర్జున్ కుమార్, గద్వాల కు చెందిన వీరేంద్ర చారిలు పని చేస్తుండగా చైల్డ్ ప్రొటెక్షన్, లేబర్ అధికారులు దాడులు నిర్వహించి బాలురలను గద్వాలలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో వదిలారు. ఈ నలుగురు విద్యార్థులు శనివారం మద్యాహ్నం పాఠశాల సమీపంలో మూత్ర విసర్జనకు వెళ్లారు. అక్కడ పిచ్చి మొక్కలతో నిండిపోయిన ప్రాంతం ఉండటంతో గుర్తుతెలియని పాము కాటేసింది. ఈ విషయాన్ని విద్యార్థులు వెళ్లి హాస్టల్ వార్డెన్ చెప్పగా, వారు వెంటనే జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వారికి వైద్యులు చికిత్స అందించారు. విద్యార్థులను ఐసీయులో ఉంచి వైద్యుల ద్వారా చికిత్స అందిస్తున్నామని, ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్ హరిత వెల్లడించారు.

## ఆపదలో ఉన్నవారిని అభాగ్యులని ఆదుకోవాలి

### డాక్టర్.ప్రేమ్ కుమార్



గద్వాల జిల్లా ప్రతిని, జూలై13(ప్రభాత ఉదయం) ఆపదలో ఉన్నవారిని, అభాగ్యులకు 108, 104 మరింత చేరువై ఆదుకోవాలని , సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ కోరారు... కొత్తగా వచ్చిన డిస్ట్రిక్ కో ఆర్డినటర్ రత్నం ను గద్వాల్ జిల్లా ఆసుపత్రి లో మర్యాద పూర్వకంగా కలిసి గద్వాల్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గా వచ్చినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. నాగర్ కర్నూలు, హైదరబాద్ డిస్ట్రిక్ట్ లో పని చేసి .... గద్వాల్ జిల్లా కి వచ్చిన సందర్భం గా.. జిల్లా కి మరిన్ని సేవలు అందించాలని , ప్రజల మన్ననలు పొందాలని,108, మరియు 104 సేవలు మరింత విస్తరించాలని, ప్రజల సంక్షేమం మే లక్ష్యం గా పనిచేయలని.. గద్వాల్ జిల్లా లో మారుమూల ప్రాంతాలకి కూడా ,ఈ సేవలు ఎంతో అవసరమని , బాలింతలు, ప్రమాదాల్లో గాయపడ్డ వారికి మీ సేవలు , తక్షణ అవసరం గా ఉపయోగపడుతూ...వారి ప్రాణాల ను రక్షిస్తున్నాయని.. జిల్లా లో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయపడుతూ..వారి ప్రశంసలు పొందాలని ఈ సందర్భంగా సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.క్యాస్ట్రో ను శనివారం మర్యాదపూర్వకంగా ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి , కే.చందు యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి విద్యార్థుల సమస్యలపై లేదా?

### గాడిల నవీన్

**నిరుద్యోగుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి**

**నిరుద్యోగులపై లాఠీచార్జి జరిపిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే**

**నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి**

**బి ఆర్ ఎస్ విద్యార్థి నాయకులు గాడిల నవీన్**



కొత్తకోట, జూలై 13(ప్రభాత ఉదయం) సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపుల పై ఉన్నా దృష్టి విద్యార్థుల సమస్యలపై లేదా అని బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు గాడిల నవీన్ ప్రశ్నించారు. శనివారం కొత్తకోట పట్టనకేంద్రంలోని నిరుద్యోగుల సమావేశంలో విద్యార్థి నాయకులు గాడిల నవీన్ మాట్లాడుతూ... మోసపూరిత కాంగ్రెస్ ఎన్నికల ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి ప్రభుత్వంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి నిరుద్యోగులపై ఉక్కు పాదం మోపడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. ఏమైంది మెగా డీఎస్సీ? ఏమైంది జాబ్ కాల్ క్యాలెండర్? ఎక్కడ నిరుద్యోగ భృతి? ఎక్కడ ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు? ఎక్కడ గ్రూపు-1,2,3 లలో పెంచిన పోస్టులు? నిరుద్యోగుల హక్కులను కాలరాస్తూ నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడం మోసపూరిత ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. శాంతియుతంగా తమ డిమాండ్లు నెరవేర్చాలని నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేస్తుంటే ఉస్మానియా యూనివర్సిటీలో లాఠీ చార్జి జరిపి విద్యార్థులను తీవ్రంగా గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇదేనా ప్రజా పాలన నా? ఎక్కడ గ్యారంటీలు ?ఎక్కడ చేయూత? ఎక్కడ మహాలక్ష్మి? ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లు? ఎక్కడ యువవికాసం? ఎక్కడ గృహజ్యోతి? ఎక్కడ రైతు భరోసా?ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా గాలికి వదిలేసి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఢిల్లీ చుట్టూ ఇప్పటికే 17 సార్లు చక్కర్లు కొట్టడం యావత్ తెలంగాణ రాష్ట్రం చీదరించుకుంటుందన్నారు. రేవంత్ రెడ్డి ఖబడ్దార్ తక్షణమే నిరుద్యోగులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన విమర్శించారు.

## కూకట్‌పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**సీఐటీయూ నాయకుల ముందస్తు అరెస్టు...**

**కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టు చెయ్యడం అప్రజాస్వామికం....**

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్...**



కూకట్‌పల్లి, జూలై 13 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి జె ఎన్ టి యు హెచ్ కీ వస్తున్న సందర్భంగా బాలానగర్ మండలంలో స్థానిక పోలీసులు సిఐటియు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ అరెస్ట్ లల్లో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఆశ యూనియన్ నాయకులు అనిత,సబియా, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, యూనియన్ నాయకురాలు వసంత లక్ష్మి, ఎస్ ఎఫ్ ఐ విద్యారి నాయకులు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జి. కార్తిక్ లను ముందస్తు అరెస్ట్ లు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్త రంగాల కార్మికుల కు జీతాలు పెంచుతాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వారి గురుంచి మాట్లాడకుండా కాలయాపన చేస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం నీ హెచ్చరించారు. అక్రమ అరెస్టు లతో కార్మికుల ఉద్యమాలను ఆపలేరు అని హెచ్చరించారు. ఆశ, అంగన్వాడీ ల జీతాలు పెంచాలని లేని పక్షంలో తప్పకుండా అడుగు అడుగున అడ్డుకుంటాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో భయం మొదలైంది అని కార్మికుల ను నిర్బంధం చేసే ఏ ప్రభుత్వాలు బాగు పడ్డాడట్లు చరిత్ర లో లేదు అని ప్రశ్నించారు. కార్మికులు అరెస్ట్ లకు నిరసనగా నల్ల బ్యాడ్జీల తో నిరసన చేసిన మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఆశ వర్కర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మహేశ్వరం నాగారంలో రామరాజ్య ప్రశాసన్ జాతీయ రాజ్య సభ సమావేశాలు

బుద్వేల్, జూలై13(ప్రభాత ఉదయం): తెలంగాణ లో రెండు రోజుల పాటు జరిగే రామ రాజ్య ప్రశాసన్ జాతీయ రాజ్య సభ సమావేశాలు శనివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నాగారం లో ప్రారంభమైనాయి. అఖిల భారతీయ ప్రశాసక్ రాచూరి రాజశేఖర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న జాతీయ ముఖ్య ప్రశాసక్ భాస్కర్ సింగ్ మాట్లాడుతూ జాతీయ రాజ్యసభ అనంతరం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రదేశ్ రాజ్యసభ ను నిర్వహించాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన రాష్ట్ర ప్రముఖ్ లు ఈ బాధ్యత లను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంరక్షక్ వై.శ్రీధర్ , అయోధ్య ప్రాభారి రవి తివారీ , జాతీయ రాజ్ కోశాధికారి శ్రవణ్ సింగ్, ఉత్తర భారత ప్రశాసక్ బాగేశ్ శ్రీవాస్థవ్, వివిధ రాష్ట్రాల ప్రముఖులు శ్రవణ్ , సదర్, మహావీర్ డాంగి , వికాస్ , కీసరి నర్సింగ్ రావు , వినోద్ , కృష్ణ వీరేందర్ , అనునయి , రాష్ట్ర సంరక్షక్ కొమరయ్య , రాష్ట్ర రాజ్ కొష్ సుధాకర్ తదితరలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.